మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

# ఖమ్మం

# భద్రాద్రి కొత్తగూడెం

శనివారం
03 అక్టోబర్ 2026

పేజీలు : 6

@mvaartanews

www.mivaartanews.com


## జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి.







- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందివ్వాలి.
- టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి డిమాండ్.
- ఖమ్మంలో ఆందోళన బాట పట్టిన జర్నలిస్టులు.
- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టిజేఎఫ్ పోస్టు కార్డు ఉద్యమం.
- గాంధీ జయంతి నాడు జర్నలిస్టుల నిరసన గళం.

**ఖమ్మం, అక్టోబర్ 2,మీ వార్త ప్రతినిధి :**జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తక్షణమే మానుకోవాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకపోగా వారి పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యు జె టీజేఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం 23. 2 ఎకరాల స్థలానికి క్యాబినెట్ ఆమోదం పొంది జీవో తీసుకువచ్చిందని, ఖమ్మం జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం ఈ స్థలాన్ని కేటాయించిందని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాన్ని ఇవ్వకుండా తన వెయ్యి రోజుల పాలనను పండగల జరుపుకోవడం సరైదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పనిచేయడం లేదని, హెల్త్ కార్డులు ఏ హాస్పిటల్ లో పనిచేస్తాయో ఆయా ఆసుపత్రుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ న్యాయబద్ధంగా జర్నలిస్టులకు రావాల్సిన ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం మంచిది కాదని, తమకు అవసరం వచ్చినప్పుడు జర్నలిస్టులను ఒక పావుగా వాడుకొని కరివేపాకుల తీసివేయటం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేయలేని దుస్థితిలో మన మంత్రులు ఉండటం బాధాకరం అన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారి పాలనలో జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేసి సంపూర్ణ సార్ధకత నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు.

**ఖమ్మం, అక్టోబర్ 02,మీ వార్త ప్రతినిధి :**ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భానోత్ రెడ్డి అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాదయాత్రగా కళాశాల నుంచి బయలుదేరి గాంధీచౌక్ చేరుకొని,ఖమ్మం గాంధీచౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ బానోత్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆచరించిన సత్యం,అహింస, శాంతి మనం స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింస ఆయుధంతో ఎదిరించి మనకు స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. నేటితరం విద్యార్థులు గాంధీ ఆశయాలను సరళమైన జీవన విధానాన్ని ఆదర్శంగా




తీసుకోవాలనిపిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కవిత మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత మరియు స్వదేశీ భావనలను విద్యార్థులు ఆచరించాలనిపిలుపునిచ్చారు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ రామకుమార స్వామి మాట్లాడుతూ గాంధీ తన ఆత్మకథ అయిన సత్యంతో నా ప్రయోగం అనే గ్రంథంలో తాను సత్యం



రూపంలో భగవంతుని చూస్తున్నానని ఆ సత్యనారాయణుడి దర్శనం ఇంకా జరగలేదని రాశారు అని చెప్పారు. ఐక్యరాజ్యసమితి సైతం అక్టోబర్ 2 ను అంతర్జాతీయ అహింసా దినోత్సవం గా ప్రకటించడం మన భారతదేశానికి దక్కిన గౌరవం అని పేర్కొన్నారు. భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా నాచారంలో గ్రామసభ





- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాభివృద్ధిపై చర్చ

**దమ్మపేట అక్టోబర్ 2 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాచారం గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో నాచారం గ్రామ సర్పంచ్ రమాదేవి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గుంజు వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ పువ్వారపు శ్యామల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
గ్రామాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, ప్రజల సమస్యలు, అవసరాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని నిర్ణయించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛత, సేవాభావం, సమానత్వం వంటి విలువలను ఆదర్శంగా తీసుకుని గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలనను బలోపేతం చేస్తూ, గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకటి ఆదినారాయణ, రాజులపాటి బాబురావు, కొప్పుల అప్పారావు, గ్రామస్తులు, డి ఆర్ డి ఓ ఎన్ రవి, బి ఎల్ ఆర్ సి రాజరత్నం, డిటిసి రాజు, ఏపీఓ సుధాకర్, పంచాయతీ సెక్రటరీ సంతోష్, గ్రామసభలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## చిరస్మరణీయులు స్వర్గీయ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి,

నీతి నిజాయితీ కలిగిన రాజకీయ సామాజికవేత్త లాల్ బహదూర్ శాస్త్రి

**కొత్తగూడెం అక్టోబర్ 2 మీ వార్త ఆర్ సి :**రామవరం పట్టణంలో ఘనంగా భారత రెండవ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ అజ్మీర బాలాజీ నాయక్, ఆధ్వర్యంలో తేదీ 2-10-2026 న భారత దేశ 2వ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం పట్టణంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సీనియర్ సిటిజన్ ఎండి . గౌస్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా మొక్కల కె . ఎన్ రాజశేఖర్ ఒక మొక్కని బహుమతిగా అందించగా రోడ్డు డివైడర్లో ఆ సీతా ఫల మొక్క నాటారు, ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రజా కవి, తూముల శ్రీనివాస్,మరియు భారత ప్రధాని నరేంద్ర మోడీ చే మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు పొందిన మొక్కల కె.ఎన్ రాజశేఖర్, ఆవు నూరి చంద్రయ్య, పోలం పల్లి సురేందర్, మొక్కల శనగ కళ్యాణ్, గరీబ్ పేట బిక్షపతి, తిరుపతి యాదవ్, సైదులు, మై నుద్దీన్, అజ్మీర. జగదీష్, శ పాష, బచ్చన్న, అలీమ్, శంకర్ తదితరులు పాల్గొని భారతదేశానికి ఎంతో కృషి చేసినటువంటి లాల్ బహదూర్ శాస్త్రి కి ఘన నివాళులు అర్పిస్తూ, జై జవాన్ జై కిసాన్ నినాదాలు చేశారు.





## నేలకొండపల్లిలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి సెప్టెంబర్ 02 మీ వార్త ఆర్ సి :** నేలకొండపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ ఆఫీస్ లో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.





ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్యతో పాటు పైనంపల్లి కోపరేటివ్ అధ్యక్షులు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు, అహింసా సిద్ధాంతాలు, సత్యనిష్ఠ నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం హాజరైన వారికి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాటి మానవులకు కష్టం నష్టం కలిగించ కుండా జీవించడమే నిజమైన శాంతి, అహింస.

- షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్.





**కొత్తగూడెం అక్టోబర్ 2 మీ వార్త ఆర్ సి :**అహింస అంటే యుద్దాలు లేకుండా, హింసా దౌర్జన్యాలు లేకుండా ఉండటం మాత్రమే కాదని, సత్యం, ధర్మం, న్యాయం తప్పకుండా అందరూ కలిసి మెలిసి ఆనందంగా జీవించడమే నిజమైన శాంతి, అహింసా అని జమాతే ఇస్లామి హింద్ సభ్యుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అని అన్నారు.
పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లోని "మస్జిద్ ఎ ఖుభా" లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హింసా, దౌర్జన్యాలు సమాజం లో అశాంతి అల్లకల్లోలం సృష్టిస్తాయి అనేది నిజమే అయినప్పటికీ, సమాజం లో మంచిని ప్రోత్సాహించక పోవడం, చెడును దూరం చేయడానికి కృషి చేయకపోవడం వల్ల జరిగే నష్టం , అంతక ఎక్కువగా ఉంటుంది అని అన్నారు. ప్రతి ధర్మం, మతాలన్నీ, దేవుడు ఒక్కడే అని చాటి చెబుతాయి అలాంటప్పుడు మానవులంతా ఒకే దేవుని సంతానం అని నమ్మాలి. సాటి మనిషిని ప్రేమించడం ప్రతి ఒక్కరి మంచిని ఆకాంక్షించడమే నిజమైన దైవభక్తి అని అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఒకరినొకరు గౌరవించడం , తెలిసి తెలియక ఎవరి ద్వారా అయిన బాధ కలిగితే క్షమించడం దేవుని ప్రేమ పొందడానికి అసలు మార్గాలని అన్నారు.
ప్రార్థన మందిరాలు మానవుల మధ్య ఆప్యాయత అనురాగాలు పంచి సమాజం లో అహింసా శాంతి వర్ధిల్లేలా చూడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మౌలానా మజహర్, అజీజ్ ఖాన్, షబ్బీర్, అక్రమ్, మున్వర్, అజ్వర్, షఫీ, మదార్ షమీం, రఫీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి!

- హామీలు అమలు చేయాలి.. జర్నలిస్టులకు న్యాయం చేయాలి
- గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టుల నిరసన

**నేలకొండపల్లి అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి** :నేలకొండపల్లి: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టులు నిరసన చేపట్టారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులు నేటికీ సొంత ఇళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయించి, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. అనారోగ్య సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం పడకుండా ఆరోగ్య కార్డుల ద్వారా వైద్య భరోసా కల్పించాలని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సభ్యులు పెంటమల్ల కోటయ్య, సీనియర్ జర్నలిస్టు అత్తులూరి హనుమంతరావు, నాయకులు రేగూరి శ్రావణ్ కుమార్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మల్లేబోయిన ఉపేందర్, నంద్యాల శివాజీ, పంబా రవి, పి. సూర్య, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జేవిఆర్ లో మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమం

**సత్తుపల్లి అక్టోబర్02మీ వార్త టౌన్ రిపోర్టర్** :జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శుక్రవారం నాడు మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకను ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి ఎస్ కె పీర్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ విధానాలైన సత్యం అహింస మార్గాలలో విద్యార్థులు పయనిస్తూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ చీపు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ లాల్ బహుదూర్ శాస్త్రి జీవితం మొత్తం నిజాయితీతో సాగిందని ఆయన నిజాయితీకి నిలువెత్తు రూపం అని విద్యార్థులు ఎల్లప్పుడూ చదువుల పట్ల కళాశాల పట్ల నిజాయితీతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ సి సి విద్యార్థులు స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. సత్తుపల్లి కి సమీపంలో ఉన్న తామరచెరువు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు రెహమాన్ ఎన్ సి సి విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## 15వ బెటాలియన్ లో ఘనంగా గాంధీజీ జయంతి వేడుక

**సత్తుపల్లి అక్టోబర్ 02 మీ వార్త అర్ సి** : 15వ స్పెషల్,పోలీసు బెటాలియన్ బి.గంగారం, సత్తుపల్లి నందు శ్రీ మహాత్మా గాంధీజీ జయంతి వేడుక ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ శ్రీ ఎన్.పెద్దబాబు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమాండెంట్ శ్రీ ఎన్.పెద్దబాబు మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతవానికి స్వాతంత్రం సాధించిపెట్టిన వారిలో గాంధీజీ ప్రముకుడని ఆయనను దేశ ప్రజలు జాతిపిత అని, మహాత్ముడని గౌరవిస్తారని పేర్కొన్నారు. గాంధీజీ సత్యము, అహింసా అనేవి ఆయన నమ్మిన సిద్ధాంతాలనిమరియు,సహాయనిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలని వివరించారు. ప్రతిఒక్కరు శ్రీ మహాత్మా గాంధీజీ మార్గములో నడవలని పిలుపునిచ్చారు అటువంటి మహనీయుని ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు.





ఈ కార్యక్రమానికి అదనపదలాధిపతి శ్రీ ఎ. అంజయ్య సహాయ దళాధిపతి శ్రీ బి. వినాయక రావు గారు మరియు ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ పాల్గొని నివాళులు అర్పించినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి: ఎమ్మెల్యే జారె

**దమ్మపేట అక్టోబర్ 2 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు**:స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. నీటి పొదుపుపై అవగాహనలి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీలి

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ తెలిపారు. దమ్మపేట మండలం పార్కలగండి పట్వారిగూడెం అంకంపాలెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఆర్లపెంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు విబిజి రాంజీ గ్రామసభ ద్వారా గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న సమగ్ర ప్రాణాలికలను వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో హర్ ఘర్ జల్ కార్యక్రమంలో పాల్గొని నీటి విలువను ప్రజలకు





వివరించారు నీరు ఎంతో విలువైనదని రాబోయే తరాలకు నీటిని కాపాడి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు నీటిని అవసరమైన మేరకే వినియోగిస్తూ వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు నియోజకవర్గ ప్రజలు సురక్షితమైన మంచినీటిని మాత్రమే తాగాలని కలుషిత నీటి కారణంగా అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు ప్రతి ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రస్తుతం తీసుకునే జాగ్రత్తలే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందించి వారి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్ , ఎమ్మార్వో ఉ డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి , ఎంపీడీవో రవీందర్ రెడ్డి , ఆర్ ఐ లు బిక్షమయ్య , వీరస్వామి , గృహనిర్మాణ శాఖ నియోజకవర్గ పరిశీలకులు జి రాము , సర్పంచులు కూరం అర్జున్ రావు , మోకాళ్ళ గురుమూర్తి , కొమరం సుశీల , మడకం వరలక్ష్మి , యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు కాక రమేష్ , వాసం శ్రీను , చిన్నశెట్టి యుగంధర్ , బొల్లికొండ నాగేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

- ఇండ్లు, గుడులు, బడులు వద్ద మద్యం దుకాణాల పై నల్ల బ్యాడ్జీలతో నిరసన, మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

**దమ్మపేట అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు**:దమ్మపేట మండల కేంద్రంలో గల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గాంధీ విగ్రహంకు శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పాలక వర్గ సభ్యులు పూల దండలు వేసి మహాత్మ గాంధీ కీ జై అంటూ మహాత్ముని స్మరించుకున్నారు. తదనంతరం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ సభ్యులు మహాత్ముడి విగ్రహంకు పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి మహాత్మా అని, శాంతి, సహన, సత్య మార్గంలో పయనిద్దాం అనే వారు గాంధీజీ అని, సమానత్వం, గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, స్వచ్ఛత సాధించి, ఆ మహాత్ముని



ఆశయాల సాకారానికి కృషి చేద్దాం అని నినాదాలు చేశారు. మద్యపాన నిషేధం అనేది మహాత్మా గాంధీజీ ఆశయం అని, సమాజంలో నైతిక విలువలను పెంపొందించడానికి, పేదరికాన్ని నిర్మూలనకు మద్యం మహమ్మారికి దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. కానీ మన దమ్మపేటలో ఇండ్ల మధ్య, బడులు, గుడుల వద్ద మద్యం దుకాణాలతో మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువత, చదువు కునే పిల్లలకు ఆటంకం కల్గుతుంది అని, కూలీ పని చేసుకునే సామాన్యులు మద్యం దుకాణాలను ఇండ్ల వద్ద 24 గంటలు తెరిచి మద్యం అమ్మడంతో ఆర్థికంగా, ఆరోగ్యంగా చితికిపోతున్నారు అని, తొలగించాలి అని పలుమార్లు అధికారులకు, ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పిర్యాదులు ఇచ్చినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో మహాత్మా గాంధీ విగ్రహం కు వినతి పత్రం ఇచ్చి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పిర్యాదులు ఇస్తున్నప్పటికీ అధికారుల చర్యలు తీసుకోక పోవడం వెనక ఆంతర్యం ఏమిటి అని మహాత్మునికి తమ ఆవేదనను తెలియజేశారు. వెంటనే అధికారులు స్పందించి ఇండ్ల మధ్య, గుడులు, బడుల వద్ద మద్యం దుకాణాలు తొలగించకపోతే భవిష్యత్తులో మరిన్నీ నిరసన కార్యక్రమాలు చేపట్టుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, మాజీ ఉప ఎంపీపీ మల్లిఖార్జునరావు, గ్రామ పెద్దలు అత్యం వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అత్తులూరి సతీష్, వార్డు సభ్యులు పొనుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, దాసరోజు రామారావు, గ్రామస్తులు పసుమర్తి మురళీ, పాకనాటి శ్రీను, ఖండవల్లి రాజు, దారా వెంకటేశ్వరరావు, గంగిశెట్టి వెంకన్న, దారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

- నేలకొండపల్లి జర్నలిస్టు డిమాండ్
- ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులను ఆదుకోవాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి** :గాంధీ జయంతి సందర్భంగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి మండల జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నో ఏళ్లుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించి వారిని ఆదుకోవాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సంక్షేమాన్ని కూడా ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సాక్షి దినపత్రిక రిపోర్టర్ కోటయ్య, 99 టీవీ రిపోర్టర్ పోలంపల్లి నాగేశ్వరరావు, ఎన్టీవీ రిపోర్టర్ శ్రావణ్, విజన్ఆంధ్ర రిపోర్టర్ పంబ శ్రీనివాస్, బిగ్ టీవీ రిపోర్టర్ ఉపేందర్, హాట్ టీవీ రిపోర్టర్ కోలేటి నారాయణ. నినాదం తెలుగు దినపత్రిక రిపోర్టర్ శివాజీ, నమస్తే తెలుగు దినపత్రిక రిపోర్టర్ రవి . ప్రజా పక్షం రిపోర్టర్ ఉపేందర్.టీవీ5 రిపోర్టర్ బుల్స్ ఆంజనేయులు, వార్త తెలుగు దినపత్రిక రిపోర్టర్ హనుమంతరావు, పార్టీని రిపోర్టర్ నారాయణ,



సీవీఆర్ ఛానల్ రిపోర్టర్ సంజయ్, సత్యవార్త దినపత్రిక రిపోర్టర్ సూర్య, అక్షయత తెలుగు దినపత్రిక రిపోర్టర్ కాసిం, రాజేంద్రప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఫోటో రైటర్ గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్

- గుర్తించిన పనుల తో కార్యాచరణ ప్రణాళిక
- గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన ప్రధాన లక్ష్యం

మాదారం గ్రామ సర్పంచ్

**కారేపల్లి అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి** :వి బి జి రాంజీ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా గ్రామాల్లో గుర్తించిన పనులకు కనుగుణంగా పంచాయతీల్లో మౌలిక వసతులే ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మాదారం పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సభ సర్పంచ్ ఉమా నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతిపాదించిన .365 పనులు గ్రామీణ ప్రాంతంలో చేసుకొనుటకు వీలు కల్పించడం జరిగింది అన్నారు. రైతులు గ్రామ ప్రజలు ఇంకుడు గుంతలు పంట కాలువలు వ్యవసాయ భూములు చదును చేసుకొనుటకు వివిధ పనులు మనకు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకొని ఎవరికైతే ఉపాధి జాబ్ కార్డ్స్ లేని వారు ఉన్నారో వాళ్లు కొత్తగా జాబ్ కార్డ్స్ ని అప్లై చేసుకుంటే మంజూరు చేపిస్తామని ఈ యొక్క పథకం ద్వారా లబ్ధి పొందవలసిందిగా కోరారు. రైతులు గ్రామస్తులు సూచించిన పనుల పనులకు అనుగుణంగా తీర్మానం చేసి ఆమోదించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉప సర్పంచ్ బానోత్ లాలుమంగా గ్రామ పెద్దలు పాపిని నాగేశ్వరరావు కాసాని గుర్రం నరసింహ



రావు కుర్ర శ్రీనివాసరావు బట్టు నరసయ్య తుమ్మూజు రామ్మూర్తి అజ్మీర రజిని శారద బాలాజీ వి భారతి బానోత్ నాగేష్ సౌందర్య బానోత్ కోటేశ్వరావు ఫీల్డ్ అసిస్టెంట్లు జానకి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయ్యేనా?

**- నిధులు కొరతతో అసంపూర్తి పూర్తి పనులు**

**కారేపల్లి అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. ప్రభుత్వం ఎస్ డి ఎఫ్ నిధులు విడుదల చేస్తేనే నిర్మాణాలు పూర్తయి అవకాశాలు ఉన్నాయి. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 23 పంచాయతీలకు శాశ్వత కార్యాలయాలు ఉన్నాయి.ప్రారంభమైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల





చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 2022-23 సంవత్సరంలో 16 గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగళ్ తండా గ్రామపంచాయతీ నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అద్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది. గ్రామ సర్పంచి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీ భవనానికి సంబంధించి ఏడు లక్షల రూపాయలు బిల్లులు వచ్చాయని మిగతా పనులు పూర్తి చేస్తే పంచాయతీ కార్యాలయం అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ విషయమై అధికారులు త్వరితగతిన కార్యాలయం నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంచాయతీ భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిర్మాణం పూర్తయినబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు మట్ల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. చిన్న మడంపల్లి గుట్ట కింద గుంపు పంచాయతీల నిర్మాణాలు పూర్తయిన ఇప్పటివరకు పూర్తి కాలేదు. దీంతో ఫినిషింగ్ పనులు నిలిచిపోయాయి .ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు.చిన్నమడెం పల్లి గుంపల్లిగూడెం రావోజి తండా ఎర్రబోడు కొద్ది పనులు పూర్తి చేస్తే ప్రారంభించవచ్చు. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూఫ్ లెవెల్ పూర్తయ్యాయి. మండలంలో ఇంకా స్థలాలు లభించక ఐదు పంచాయతీ కార్యాలయాలు ప్రారంభించలేదు. తెలిపారుఅసంపూర్తి నిర్మాణాల విషయమై ఐటీడీఏ ఏఈ మహేందర్ ను వివరణ కోరగా త్వరలోనే మిగతా నిర్మాణాలు పూర్తయ్యేల చూస్తామన్నారు. ప్రారంభం గానీ పంచాయతీల నిర్మాణాలకు స్థలం సమకూర్చేలా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు చూడాలన్నారు.

# తెలంగాణ గిరిజన సంఘం సింగరేణి మండల కమిటీ ఎన్నిక

**- గౌరవ అధ్యక్షులుగా భూక్యా రంజిత్ నాయక్**

**- అధ్యక్ష కార్యదర్శులు గా బానోతు బన్సీలాల్ నాయక్శోభన్ నాయక్**

**కారేపల్లి అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :**తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) కారేపల్లి మండల మహాసభ కారేపల్లి భాగం రామ నర్సయ్య భవన్ లో అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. మహాసభలో 15 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా గాదెపాడు సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, అధ్యక్షులుగా ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్
ఎన్నికయ్యారు.సలహాదారులుగాలరామచంద్ర నాయక్,



భూక్యా తోప్య నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దళ్ సింగ్ నాయక్, సహాయ కార్యదర్శులుగా కేలోత్ రవి నాయక్, మాళోత్ బాలు నాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్, కమిటీ సభ్యులుగా బానోత్ శ్రీను, బాలు తదితరులను ఎన్నుకున్నట్లు భూక్య వీరభద్రం తెలిపారు. గిరిజనతండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, సొంత గ్రామపంచాయతీ భవనాలను నిర్మించాలని, కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని, మాణిక్యారం లేదా చీమలపాడు ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) ఏర్పాటు, పోడు రైతులకు ఐటీడీఏ ద్వారా విద్యుత్ సౌకర్యం, బోర్లు మంజూరు, నిరుద్యోగ గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, కారేపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి, ఇందుకోసం ప్రభుత్వం ఒక ఎకరం భూమి కేటాయించాలని తీర్మానించినట్లు తెలిపారు. గిరిజనులకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పథకాలు అందటానికి ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులను పర్మినెంట్, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ వంటి గిరిజన సమస్యలపై మహాసభ చర్చించి తీర్మానాలను ఆమోదించిందని తెలిపారు. మహాసభ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.

# విబిజి రామ్ జి ప్రత్యేక గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి గ్రామాభివృద్ధికి కృషి చేయాలి.
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంతో పాటు మర్రిగూడెం పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన విబిజి రామ్ జి ప్రత్యేక గ్రామసభల్లో ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన కార్యాచరణను రూపొందించుకుని గ్రామ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు నిబద్ధతతో పనిచేయాలని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.



ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు తమ విధుల పట్ల ఎలాంటి అలసత్వం నిర్లక్ష్యం చూపకుండా ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని పేర్కొన్నారు గ్రామపంచాయతీకి సర్పంచ్ ప్రథమ పౌరుడిగా గ్రామ అభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని స్వలాభాలకు రాజకీయ ప్రయోజనాలకు పదవులను ఉపయోగించుకోకుండా ప్రజలు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. గ్రామపంచాయతీ సమావేశాల్లో తీర్మానించిన ముఖ్యమైన అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలని గ్రామ అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు.
ప్రతి గ్రామపంచాయతీకి అవసరమైన వార్షిక అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఆ ప్రణాళికలకు అనుగుణంగా అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు
గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారాన్ని తన వంతుగా ఎప్పటికప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్సా వెంకటేశ్వరావు , భానోత్ భీముడు , వేముల రమణారావు , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్ , ఎమ్మార్వో స్వర్ణ , సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించాలి

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి**

**- రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాల అమలు జరగాలి**

**- గుడిసెలు లేని అశ్వారావుపేట నియోజకవర్గమే లక్ష్యం**

**ములకలపల్లి అక్టోబర్ 2 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**ములకలపల్లి మండలం జగన్నాధపురం రైతువేదిక సీతాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం నూతనంగా శ్రీకారం చుట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంతో పాటు వి బి జి రామ్ జి గ్రామసభను నిర్వహించారు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ పాల్గొని ప్రసంగించారు.
మహాత్మా గాంధీ ఆశయాలు సిద్ధాంతాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు కలిసి పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలపై ముందుగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వాటిని దశలవారీగా అమలు చేయడం ద్వారా గ్రామపంచాయతీలను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు ప్రజాప్రతినిధులు రూపొందించే ప్రత్యేక ప్రణాళికలను తన దృష్టికి తీసుకువస్తే వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని స్పష్టం చేశారు. పార్టీలు రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.
ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి స్వార్థ ప్రయోజనాలకు తావు లేకుండా నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించే దిశగా పనిచేయాలని సూచించారు. గుడిసెలు లేని అశ్వారావుపేట నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధన కోసం



అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు జహీర్ , పిసిసి జిల్లా సభ్యులు తాండ్ర ప్రభాకర్ , కారం సుధీర్ , సర్పంచులు కుంజా వినోద్ , కారం చంద్రలేఖ , ఎమ్మార్వో స్వాతి , ఎంపీడీవో సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం నగదు వితరణ

**- కాంగ్రెస్ నేత గుడిపూడి**

**కారేపల్లి అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం మాదారం



గ్రామానికి చెందిన మూడు లక్ష్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు బియ్యం నగదును శుక్రవారం అందజేశారుస్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, ఆదివారం జరగనున్న దశదినకర్మ కార్యక్రమానికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు 50 కిలోల బియ్యంతో పాటు3,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గుడిపూడి తిరుమల రావు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుంది. ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం మన బాధ్యత" అని తెలిపారు.కష్టకాలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో, దశదినకర్మ కార్యక్రమానికి తన వంతు సహకారంగా బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్, కాంగ్రెస్ నాయకులు కిలారి అప్పారావు, అజ్మీర నరేష్, కడియాల సుధాకర్, ధరావత్ వినోద్, నూకల మోహన్ రావు, కసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీర బాలాజీ, అజ్మీర శారద, వాంకుడోత్ భారతి, అజ్మీర మోతీలాల్, అలాగే పోతనబోయిన రవి, బట్టు నర్సయ్య, రమేష్, అజ్మీర సునీత, మూడు మురళి, బానోతు భాస్కర్, జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదారం గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**- స్వాతంత్ర పోరాటా లో గాంధీ కీలక పాత్ర**

**- ఆశయాల సాధనకై పోరాడాలి**

**- సర్పంచ్ ఉమా నరేష్లి**

**కారేపల్లి అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి:** భారత స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించాలని గాంధీ కలలు కన్నా గ్రామీణ స్వరాజ్యమే నేటి పంచాయితీలను మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు.సింగరేణి



మండలం మాధరం గ్రామ పంచాయితీల లో గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం పంచాయతీ కార్యాలయంలోసర్పంచ్ ఉమా నరేష్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు ఇంగ్లాండ్లో బారిష్టర్ విద్యా అభ్యసించాడాని ముంబైలో న్యాయవాద వృత్తిని చేపట్టాడని అన్నారు. భారతదేశంలో గాంధీజీ నీ జాతిపిత గా భావిస్తారని తెలిపారు. ఆయన అనుసరించిన సత్యంఅహింస మార్గాలను మనం ఆచరించాలని సూచించారు. స్వతంత్ర సంగ్రామంలో తాను అనుసరించిన సహాయ నిరాకరణ విదేశీ వస్త్ర బహిష్కరణ ఉప్పుసత్యాగ్రహం ఇంటి ఉద్యమాలతో స్వతంత్రం సాధించడం తో పాటు బ్రిటిష్ వారిపై పలు పోరాటాలతో పాటు గాంధీ పాత్ర కీలకమైనదని సర్పంచ్ కొనియాడారుఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్ ఉప సర్పంచ్ బానోత్ లాలుమంగా గ్రామ పెద్దలు పాపిని నాగేశ్వరరావు కాసాని గుర్రం నరసింహ రావు కుర్ర శ్రీనివాసరావు బట్టు నరసయ్య తుమ్మాజు రామ్మూర్తి అజ్మీర రజిని శారద బాలాజీ వి భారతి బానోత్ నాగేష్ సౌందర్య బానోత్ కోటేశ్వరావు ఫీల్డ్ అసిస్టెంట్లు జానకి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి స్ఫూర్తితో మందలపల్లిలో పారిశుద్ధ్య కార్యక్రమం

**- డోజర్ సహాయంతో గ్రామంలో చెత్త కుప్పలను తొలగింపు -- గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత**

**- మందలపల్లి గ్రామ అధ్యక్షుడు:**

**దమ్మపేట అక్టోబర్ 2 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మందలపల్లి గ్రామంలో గ్రామ



పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. మందలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడపా పోలారావు ఆధ్వర్యంలో ట్రాక్టర్ డోజర్ను ఏర్పాటు చేసి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలు మరియు పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అడపా పోలారావు తెలిపారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రజలందరి భాగస్వామ్యంతో నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల సుబ్బారావు, సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్య వైద్యాన్ని నిర్లక్ష్యం చేయను

**ములకలపల్లి అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**ప్రజల జీవనంలో అత్యంత ముఖ్యమైన అంశాలివే: ఎమ్మెల్యే జారె ప్రజల జీవన విధానంలో అత్యంత ముఖ్యమైన విద్య వైద్య రంగాలకు రాజకీయ ప్రయోజనాలతో సంబంధం లేకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే లిజారె ఆదినారాయణ పేర్కొన్నారు .



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ములకలపల్లి మండలం కమలాపురం గుట్టగూడెం గ్రామపంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధితో పాటు విద్య వైద్యంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు

తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి విద్య వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రెండు రంగాల్లో రాజకీయ ప్రయోజనాలు తక్కువగా ఉన్నప్పటికీ ప్రజల భవిష్యత్తు జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న అంశాలుగా భావించి ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందేలా చేయడం మంచి భవిష్యత్తు ఉన్న విద్యార్థులను తీర్చిదిద్దడం తన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ విద్య వైద్య రంగాలకు ఇదే ప్రాధాన్యత కొనసాగిస్తానని స్పష్టం చేశారు అలాగే గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యంతో హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ప్రజాప్రతినిధులు అధికారులకు సూచించారు.

## ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో
# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**ఖమ్మం, అక్టోబర్ 02,మీ వార్త ప్రతినిధి :**ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ ఎండీ.ఖాదర్ బాబా ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్, చైర్మన్, ఖమ్మం స్టాంబాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి, అధ్యక్షులు, ఖమ్మం సిటీ కాంగ్రెస్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సేవా భావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, విజ్ఞానం, పఠన సంస్కృతి మరియు నైతిక విలువలను పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.



గాంధీజీ ఆశయాలను యువతకు చేరువ చేయడంతో పాటు, గ్రంథాలయాలను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేసిన మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి గ్రామానికి చెందిన పూజారి తాళ్లూరి జనార్ధన్ అనారోగ్య కారణాలతో తన కాలును కోల్పోయిన అప్పటి నుంచి ఇంటి వద్దనే బాధపడుతున్నారు.వారి పరిస్థితిని గమనించిన డీసీసీబీ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తన వంతు సహాయంగా రూ.5,000 ను ఆర్థిక సహాయం గా అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, ఆర్ కె పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ జి.గబ్రునాయక్, సూదనపు కోటయ్య, చల్ల మల్లయ్య, కేశగాని శ్రీనివాస్ గౌడ్, కాలంగి చలమయ్య తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారికి మల్లి బాబు యాదవ్ అండగా నిలవడం,మానవత్వంతో సహాయం చేయడం అభినందనీయమని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# సోషల్ మీడియా వైద్యం వైపు ఆకర్షించడం మానాలి.

- జెవివి జిల్లా మహా సభలో ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్ర నాథ్.
- జెవివి జిల్లా అధ్యక్షులుగా ఎస్ వి రమేష్, ప్రధాన కార్యదర్శి గా అలవాల నాగేంద్రం.







**ఖమ్మం, అక్టోబర్ 2,మీ వార్త ప్రతినిధి :** సోషల్ మీడియా వైద్యం పట్ల ప్రజలు ఆకర్షించడం మానాలని ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో జరిగిన జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా ఆరో మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్యం నేడు కార్పొరేట్ శక్తుల్లోకి వెళ్లిపోతోందని, దాని వలన పేదప్రజలు మెరుగైన వైద్య సేవలకు దూరం అవుతున్నారనీ అన్నారు. నేడు చాలా మంది ప్రజలు అటు ప్రభుత్వ వైద్యం, ఇటు ప్రైవేటు వైద్యం కాకుండా సోషల్ మీడియా వైద్యానికి ఎక్కువ ఆకర్షితులవుతున్నారన్నారు. సోషల్ మీడియా వైద్యం అ శాస్త్రీయమైందని , అవాస్తవమైనవని , ప్రజలు అటువైపు ఆకర్షించకుండా ఎటువంటి రోగమైనా వైద్యులను కలవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. అనంతరం జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జెవివి జిల్లా కమిటీ ఎన్నిక జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎస్వీ రమేష్, ప్రధాన కార్యదర్శి గా అలవాల నాగేంద్రం, ఆర్థిక కార్యదర్శి గా వి.మోహన్ ఎన్నికయ్యారు. విద్య, వైద్యం, చెకుముకి, సాంస్కృతిక, సోషల్ మీడియా రంగాలకు సబ్ కమిటీలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వర్గంతో పాటు, జిల్లా కమిటీ నీ ఎన్నుకున్నారు.

# మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.





**ఖమ్మం, అక్టోబర్ 02,మీ వార్త ప్రతినిధి :**జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతిని పురస్కరించుకొని అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహారావు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్, శ్రేణులతో కలిసి మహాత్మ గాంధీ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఈరోజు మన దేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన రోజు అని భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన యుగపురుషుడు మన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారికి భక్తి పూర్వక నివాళులు అర్పిస్తున్నానని అదే విధంగా ఇదే రోజున జన్మించిన మన దేశ మాజీ ప్రధాని జై జవాన్ జైకిసాన్ నినాదకర్త లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.మహాత్మ గాంధీ అంటే కేవలం ఒక వ్యక్తి కాదని ఆయన ఒక గొప్ప సిద్ధాంతంజీవన విధానం ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించడానికి ఆయన ఆయుధాలు పట్టకుండా,సత్యం,అహింస,సత్యాగ్రహం అనే మూడు శాంతియుత మార్గాలతో దేశ ప్రజలను ఏకం చేసి తెల్లదొరలనుగడగడలాడించారని ,ప్రపంచ చరిత్రలో రక్తపాతం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన ఘనత కేవలం మహాత్మ గాంధీ నాయకత్వంలోని భారత దేశానికి దక్కిందని, కాంగ్రెస్ పార్టీనాయకులుగా ,కార్యకర్తలుగా ఈరోజు మనం మరింత గర్వపడాలని,మహాత్మ గాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి,స్వాతంత్ర్య ఉద్యమాన్ని అగ్రపధాన నడిపించారని,కాంగ్రెస్ సిద్ధాంతాలైన లౌకికవాదం,సర్వధర్మ సమభావం,పేదల అభ్యున్నతి వంటివన్నీ గాంధీజీ ఆలోచనల నుండి పుట్టినవే అని,గ్రామాలే దేశానికి వెన్నుముక అని నమ్మిన గాంధీజీ కలలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో పంచాయితీరాజ్ వ్యవస్థను తీసుకొచ్చిందని, కానీ నేడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో మనమంతా ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని,గాంధీజీని చంపిన సిద్ధాంతాలు ఈరోజున దేశాన్ని ఏకపక్షంగా ఏలాలని చూస్తున్నాయని,గాంధీజీ బోధించిన అహింస, మత సామరస్యం నేడు ప్రమాదంలో పడ్డాయని ఇలాంటి సమయంలో గాంధీజీ వారసులుగా కాంగ్రెస్ నాయకులపై ,కార్యకర్తలపై బాధ్యత మరింత పెరిగిందని ,ద్వేషాన్ని ప్రేమతో జయించడమే గాంధీజీ మనకు నేర్పిన పాఠం అని దేశంలోశాంతి,సమానత్వం,సోదరభావాన్ని కాపాడటం కోసం మనమంతా పునరంకితం కావాలనిఅన్నారు.గాంధీజీ అన్న ఒక మాటను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ మీరు చేసే పని చిన్నదా,పెద్దదా అన్నది ముఖ్యం కాదని ఆపని చేయడం చాలాముఖ్యం, కాబట్టి మనమంతా గాంధీజీ అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని పేద,బలహీన వర్గాల అభ్యున్నతికి,దేశ ఐక్యతకు కట్టుబడి ఉందాం అని,పూజ్య బాపూజీ కన్న గ్రామ స్వరాజ్యం,సురాజ్యం కలలను నిజం చేస్తూ వారి ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే నిజమైన ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, కాంగ్రెస్ కమిటీసభ్యులుపులిపాటివెంకయ్య,పట్టాభి,అనిల్ కుమార్, మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, స్వరూప,గాదెలర్ఘూన్సీ,సిరాజుద్దీన్ ,బ్రహ్మారెడ్డి,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ, మద్దినేని రమేష్, భూక్యా సురేష్ నాయక్, బానోత్ లాల్ సింగ్ నాయక్,బోజెడ్ల సత్యనారాయణ, నగర కాంగ్రెస్ నాయకులు ప్రతిభ రెడ్డి,పందిరాజు, ఉపేందర్, కోనేటి నారాయణ,నారపోగు సుదర్శన్, ఫరీద్ ఖాద్రి, దుర్గ,కల్యాణి,పుల్లారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న ముత్యాల నాగేశ్వరరావు.

**ఖమ్మం, అక్టోబర్ 02,మీ వార్త ప్రతినిధి :**ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో,నా భారతదేశం 80 ఏళ్ల ప్రజాస్వామ్యం మరియు స్వేచ్ఛ అనే ఇతివృత్తంతో నిర్వహించిన 2026 జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో ముత్యాల నాగేశ్వరరావు కి ఎక్సలెన్స్ అవార్డు అఫ్ ది ఇయర్స్ అవార్డు లభించింది. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాలనుంచి దాదాపు 300 మంది కి పైగా ఫోటోగ్రాఫర్లు పోటీపడగా ఈ అవార్డు నాగేశ్వరరావు కు రావడం విశేషం, అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం గుంటూరు పట్టణం లోని నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్, వికాస భవన్ లో జరిగింది. నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ కె. గంగాధర్ రావు, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, ఆంధ్రప్రదేశ్ విధ్యుత్ సమన్వయ కమిటీ అధికారి ఆర్ మల్లికార్జున రావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం సురేష్ కుమార్ చేతుల మీదిగా ముత్యాల నాగేశ్వరరావు ఈ అవార్డు అందుకున్నాడు. గతం లో కూడా ముత్యాల నాగేశ్వరరావు జాతీయ స్థాయిలో అనేక సార్లు అవార్డులు అందుకున్నాడు, ఈ అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు మరియు స్థానిక ఫోటోగ్రాఫర్లు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. నాగేశ్వరరావు ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తను ఎంచుకున్న వృత్తిలో ఉన్నత స్థాయిలో ఎదగాలని ముందు ముందు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని కష్టపడుతున్నానని తెలిపాడు. ఈ కార్యక్రమం లో ఏ.యన్.యు రెక్టర్ ఆర్. శివరామ ప్రసాద్, ఏ.యన్.యు రిజిస్ట్రార్ జి. సింహాచలం, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ తమ్మా శ్రీనివాస రెడ్డి, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ వెంకట రమణ, వైస్ ప్రెసిడెంట్ సుందర్, ఆర్ వి శర్మ, సెక్రటరీ రవికుమార్, మనోజ్ కుమార, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియాకార్యవర్గ సభ్యులు మరియు వివిధ రాష్ట్రాలనుంచి ఫోటోగ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి

- హామీలు అమలు చేయాలి
- జర్నలిస్టులకు న్యాయం చేయాలి
- కామేపల్లి లో గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టుల నిరసన





**కామేపల్లి, అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు, కామేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గౌరవ సలహాదారులు కోటగిరి రాము,
సీనియర్ జర్నలిస్ట్ గుండ్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే - ఐజేయు ) జిల్లా కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన కామేపల్లి లో శుక్రవారం జర్నలిస్టులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు వినతి పత్రాన్ని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు నేటికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు అందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా ఇల్లు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు.అనారోగ్య సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం పడకుండా ఆరోగ్య కార్డుల ద్వారా వైద్య భరోసా కల్పించాలని పేర్కొన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య కార్డులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ల దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి :** నేలకొండపల్లి మండల కేంద్రంలో అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం సభ్యులు విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చి బ్రిటిష్ వారి సంకెళ్లనుంచి విముక్తి కల్పించిన వ్యక్తి అని,



సత్యం అహింస మరియు సత్యాగ్రహం ద్వారా దేశంలో చెడుతనాన్ని తొలగించారని, స్వేచ్ఛ విలువైనదని దానికోసం త్యాగం చేయాల్సి వచ్చిన వెనుకాడకూడదని, నువ్వు ప్రపంచంలో చూడాలని మార్పు ముందు నీతోనే మొదలవ్వాలని ఇలాంటి స్ఫూర్తిదాయకమైన సందేశాలు సమాజానికి ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, అభిమానుల సంఘం ఖమ్మంజిల్లా యూత్ ప్రెసిడెంట్ వడ్లమూడి శ్రీనివాసరావు, ఏడుకొండలు, శ్రీను, నర్సింగ్ విద్యార్థినిలు, దివ్యమూర్తి అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల - ఏన్కూర్ ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేయాలి

**- వినూత్నంగా నడి రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు**

**కామేపల్లి, అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం ముచ్చర్ల నుండి ఏన్కూర్ ప్రధాన రహదారి కి వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్నం గా నడి రోడ్డుపై గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గాంధీ చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కుందూరు వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ నేతలు,కార్యకర్తలు రోడ్డుపై శ్రమదానం చేసి గుంతలు పూడ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, సిఐటీయూ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను లు మాట్లాడుతూ దేశంలో మహాత్మా గాంధీ



కోరుకున్నది ఇది కాదని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అయితే పట్టణ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని ప్రజలు అభివృద్ధి బాటలో పయనిస్తారని మహాత్ముడు కోరుకున్నారని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి ఈ ప్రధాన రహదారి కి మరమ్మతులు చేయాలని కోరుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలు చేస్తూ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని తీసేసి రాంజీ పేరును ముందుకు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నాలు చేస్తుందని వారు ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, సిపిఎం నాయకులు మేడ నాగేశ్వరావు,సిఐటియు మండల నాయకులు కొత్తపల్లి ఉపేందర్,రాయల వీరభద్రం,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో కొమ్మినేపల్లి ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసుకుందాం









**- మేకల మల్లిబాబు యాదవ్**

**కామేపల్లి, అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉన్నదని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించుకొని ఆదర్శ గ్రామం గా ఏర్పాటు చేసుకుందామని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొమ్మినేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు అన్నారు.

శుక్రవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా మల్లి బాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద ఆదాయ వనరులు ఉన్న కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకొని దాదాపు పది నెలలు అవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో పది పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, పశువుల వైద్యశాల భవనమును, రోడ్లపై నీరు నిలవకుండా డ్రైనేజీ ఏర్పాటును, దళితుల స్మశాన వాటికకు ప్రత్యేక ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, చెత్త డంపింగ్ యార్డ్ కోసం స్థలమును కొనుగోలు చేసి బయో కంపోస్టు తయారు చేయడం, గ్రంథాలయానికి నూతన భవన ఏర్పాటు, పదవి విరమణ చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది స్థానంలో కొత్త సిబ్బందిని నియమించుకోవడం వంటి గ్రామ ప్రజలకుఇచ్చిన హామీలు, నెరవేర్చకపోవడం, సమస్యలు ఎక్కడికక్కడే ఉండిపోవడం చాలా దురదృష్టకరమని, ఇక నుండైనా గ్రామ అభివృద్ధి పై పాలకవర్గం దృష్టి సారించాలని, మీకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో మాట్లాడి, వారి పూర్తి సహాయ సహకారాన్ని కోరదామని, ఈ విషయంలో నేను కూడా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 157 వ, గాంధీ జయంతి సందర్భంగా మేకల మల్లిబాబు యాదవ్ తో కూడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య,జి. గబ్రు నాయక్ తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా" సర్ " కార్యక్రమాన్ని గ్రామంలో 100% విజయవంతం చేసినందుకు బిఎల్ఓ లు శంకర్,సొందుబి,అరుణ, పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ జి. శంకర్, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, తోటకూరి భద్రయ్య, పాటిబండ్ల ప్రసాద్,భూక్యా నాగేంద్రబాబు,బాదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య, దండగల దేవేంద్ర, దొడ్ల పరమేష్,బొమ్మ గాని శ్రీను, దేరంగుల తిరపయ్య, తురకబిక్షం, దిండిగల శబరి, జన్నారపు లింగయ్య,గ్రామ ప్రజలు, అంగన్వాడి టీచర్లు,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నిర్మూలనకు 50 గ్రామ పంచాయతీలలో తీర్మానాలు

**- బాలల హక్కుల పరిరక్షణకు గ్రామసభల్లో కీలక నిర్ణయం**

**కామేపల్లి,అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభల్లో తీర్మానాలు చేయించారు. ఏఐడీఎస్‌జీఓ సంస్థ, జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో కామేపల్లి మండలం లోని 24 గ్రామ పంచాయతీలు, ఏన్కూరు మండలం లోని 26 గ్రామ పంచాయతీలు కలిపి మొత్తం 50 గ్రామ పంచాయతీల్లో ఈ తీర్మానాలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సంస్థకు చెందిన కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ జరపల రవీందర్ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో విస్తృతంగా పర్యటించి, గాంధీ జయంతి సందర్భంగా వివిధ గ్రామసభల్లో బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణపై అవగాహన కల్పిస్తూ తీర్మానాలు చేయించారు.

గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని నిర్వాహకులు సూచించారు. బాలల భవిష్యత్తును కాపాడటం, వారికి విద్య అందేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతని





పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ లేని సమాజ నిర్మాణానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా బాలల హక్కులను పరిరక్షిస్తూ, బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.



# గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**- ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు.**

**ఖమ్మం, అక్టోబర్ 02,మీ వార్త ప్రతినిధి:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని



పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు అధ్యక్షతన గాంధీచౌక్‌లోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీతాచంద్రరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు . గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొదుమూరి జగన్నాథం,ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్,రాయపూడి రవికుమార్,రాయపూడి జయరాం,బూర్ల పుల్లారావు, ఎడమకంటి రామారావు , బిక్కుమల్ల ప్రదీప్‌కుమార్, కొదుమూరి మోహన్‌రావు, ఎర్రం రామకృష్ణ,వెంపటి జగదీష్,దాస శ్రీనివాసరావు, కాజా వెంకటేశ్వరరావు, కురువెల్ల గోపాలకృష్ణమూర్తి, కొల్లా రామారావు,కొదుమూరి భద్రయ్య, రఘునాథపాలెం మండల అధ్యక్షులు మైలవరపు మల్లికార్జునరావు తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన 20 బిఆర్ఎస్ కుటుంబాలు

**కామేపల్లి, అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో కామేపల్లి,రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో పాత లింగాల గ్రామంలో 20 బిఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరాయి.

బిఆర్ఎస్ పార్టీ కామేపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అజ్మీర కుమార్, మాజీ వార్డు సభ్యురాలు అజ్మీర ఉమాదేవి,అజ్మీర కృష్ణ, ఆర్కేపురం గ్రామానికి మాజీ వార్డ్ మెంబర్ అజ్మీర నగేష్, అజ్మీర రవి లు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి





వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,ప్రజా పాలన లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అందరూ కష్టపడి పనిచేసి రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ,అలాగే స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మా లోత్ బావు సింగ్, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న,కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం నాయక్,కామేపల్లి, రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు, సూధనపు కోటయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,రవి,పాలకవర్గ సభ్యులు ఏనూటి శ్రీను,ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, పొన్నెకల్లు గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్,సురేష్, పర్శియా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పనుల గుర్తింపు

**- నేలకొండపల్లిలో ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహణ**

**నేలకొండపల్లి అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి :** నేలకొండపల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా




నేలకొండపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులను గ్రామసభలో చర్చించి గుర్తించారు.

గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే పనులను ప్రాధాన్యత క్రమంలో ఎంపిక చేసి, ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన పనులపై సమగ్రంగా చర్చించారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందని, ఈ పథకాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో గుర్తించిన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మద్దినేని మహేష్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అప్రకటిత విద్యుత్ కోతలతో రైతుల జీవితాలతో చెలగాటం

- 48 గంటల్లో సమస్య పరిష్కరించాలి
- లేకపోతే మరింత ఉధృతంగా ఉద్యమిస్తాం:
- కిషన్ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి..



**నేలకొండపల్లి అక్టోబర్:02 మీ వార్త ఆర్ సి :**అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, విద్యుత్ శాఖ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నేలకొండపల్లి విద్యుత్ సహాయ ఇంజినీర్ కార్యాలయం ఎదుట భారీ నిరసన చేపట్టారు. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు,రైతులు, మహిళా రైతులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఇప్పుడు గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతుంటే, అప్రకటిత విద్యుత్ కోతలు వారి కష్టాలను మరింత పెంచుతున్నాయని అన్నారు.

"రైతులకు 12 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు. నేలకొండపల్లి మండలంలోని ఏ గ్రామానికైనా వెళ్లి రైతుల సమక్షంలో ఇదే మాట చెప్పగలరా? క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటో రైతుల ముందే తేల్చుకుందాం" అంటూ విద్యుత్ శాఖ అధికారులను శ్రీధర్ రెడ్డి నిలదీశారు. నిరసన సందర్భంగా విద్యుత్ శాఖ సహాయ ఇంజినీర్‌తో చరవాణిలో మాట్లాడిన శ్రీధర్ రెడ్డి.. రైతులకు 12 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారి చెప్పడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు గంటల తరబడి విద్యుత్ కోసం ఎదురుచూస్తుంటే 12 గంటల సరఫరా చేస్తున్నామని అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.దీనిపై స్పందించిన సహాయ ఇంజినీర్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మంత్రులు ఉన్నారు.. కరెంటు మాత్రం లేదు పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలోని నియోజకవర్గంలోనే రైతులకు సక్రమంగా విద్యుత్ అందకపోవడం దురదృష్టకరమని శ్రీధర్ రెడ్డి అన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు అవసరమైన విద్యుత్ అందించలేని పరిస్థితి ఉంటే ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో ముగ్గురు కీలక మంత్రులు ఉన్నప్పటికీ రైతులకు సక్రమంగా విద్యుత్ అందకపోవడం ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. "మంత్రులు ఉన్నారు.. హామీలు ఉన్నాయి.. కానీ రైతుల పొలాలకు మాత్రం కరెంటు లేదు. పంటలను కాపాడుకునేందుకు రైతులు విద్యుత్ కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యం కాదా?" అని ప్రశ్నించారు. 48 గంటల గడువు అప్రకటిత విద్యుత్ కోతలపై ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించి రైతులకు నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. 48 గంటల్లోగా సమస్యను పరిష్కరించకపోతే రైతులతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

రైతుల పంటలు ఎండిపోతుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదని, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గల్లా సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు అనంత ఉపేందర్ గౌడ్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చావా కిరణ్,పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి,మండల బీజేపీ అధ్యక్షుడు సుధాకర్, మన్నే కృష్ణారావు, గోవిందరావు, జ్ఞానరత్నం,కెమెరా ఉపేందర్,మల్లేష్, పురాణం దివాకర్, కందనబోయిన వెంకటరమణ, రామకృష్ణ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు,మహిళా రైతులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు గ్రామ స్వరాజ్యమే మార్గం

- ఎంపీడీవో సోంలాల్, ఏపీఎం వెంకట రామారావు



**కామేపల్లి,అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కామేపల్లి లో శుక్రవారం అజంతా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే. ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో డి. సోంలాల్,తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) ఏపీఎం ఎం. వెంకట్రామారావు మాట్లాడా రు.గాంధీజీ ఆశయాలను కొనసాగించేందుకు గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామసభలను బలోపేతం చేయడం, స్థానిక సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించుకోవడం, మహిళలకు సముచిత ప్రాధాన్యత కల్పించడం, పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం,స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామ స్వరాజ్య సాధనకు కృషి చేయాలని పిలుపుని చ్చారు.పారిశుధ్యం, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్యం, విద్య, పోషణ, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఉపాధి, స్వావలంబన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న సహజ, మానవ వనరులను సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సమష్టిగా కృషి చేయాలని అన్నారు.

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్యలు గ్రామీణ పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, గాంధీజీ కలలుగన్న స్వావలంబన గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. "నా గ్రామం -- నా బాధ్యత" అనే భావనతో ప్రతి పౌరుడు గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని, సత్యం, అహింస, సేవ, సమానత్వం, స్వావలంబన వంటి గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.ఉషశ్రీ, కార్యదర్శి సరోజిని, కోశాధికారి శ్రావణి, సీసీలు చైతన్య, పుష్ప, సుభద్ర, సరోజిని, నాగమణి, ఉపేంద్ర, కౌసల్య, వంశీ పాల్గొన్నారు.

# దళితుల తలరాతలు మారైన...
# నేతలు మారినా.. మారని తల రాతలు

- దళిత గ్రామాలకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు
-. అనారోగ్యంతో బాధపడుతున్న దళిత కాలనీ. గాంధీ నగర్.
- రెండు కిలోమీటర్ల వరకు కాలినడకనే ప్రయాణం

**కరకగూడెం :** మారుమూల దళిత గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరకగూడెం మండలంలోని తాటి గూడెం గ్రామపంచాయతీ గాంధీ నగర్ గ్రామంలో చోటు చేసుకున్న ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది. గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీలు ముసలవాలు స్టూడెంట్స్ అనేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకోని అధికారులు

శుక్రవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా అనారోగ్య సమస్య తలెత్తింది. దీంతో రహదారి మొత్తం బురదమయంగా ఉండటం తో అతడిని ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దుప్పటి సహాయంతో కట్టి మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారి సౌకర్యం లేకపోవడంతో అతడిని మోసుకుంటూ తాటి గూడెం మెయిన్ రోడ్డుకి వరకు తీసుకువచ్చినట్లు స్థానికులు తెలి పారు. అక్కడికి చేరుకున్న అనంతరం ఆటోల ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగింది. సమ్మయ్యను వైద్య చికిత్స కోసం భద్రాచలం తర లించినట్లు చెప్పారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి సకాలంలో వైద్యం అందించేందుకు గ్రామం వరకు చేరుకోలేని పరిస్థితి నెలకొనడం పట్ల గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు గ్రామంలోకి రాలేకపోవడంతో రోగులను మోసుకుంటూ ప్రధాన రహదారి వరకు తీసుకురావాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. గ్రామానికి సమీపంలో కరకగూడెం లో ఆసు పత్రి ఉండటంతో సాధారణంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, అకస్మాత్తుగా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రవాణా సౌకర్యం లేకపోవడం పెద్ద సమస్యగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం సమ్మయ్యకు ఏ అనారోగ్య సమస్య తలెత్తిందనే విషయం పూర్తిగా తెలియని పరి స్థితి ఉందని స్థానికులు తెలిపారు. అయితే అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు పడు తున్న ఇబ్బందులు మాత్రం గ్రామంలో రహదారి సమస్య తీవ్రతను తెలియజేస్తున్నాయని వారు అంటున్నారు.

**ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు**

గాంధీనగర్ పాటు మారుమూల ఆదివాసీ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిం చాలని దళితులు, గిరిజనులు







గతంలో ఎన్నోసార్లు అధికారులను కోరినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసనలు చేస్తామని స్థానికులు గుర్తు చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రహదారి లేకపోవడం వల్ల కేవలం అనారోగ్య సమయంలోనే కాకుండా నిత్య జీవితంలోనూ అనేక ఇబ్బం దులు ఎదురవుతున్నాయని దళితులు చెబుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుందని, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు గ్రామానికి చేరుకో వడం కష్టంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

**అత్యవసర సమయంలో ప్రాణాలపై ఆందోళన**

అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రతి నిమిషం కీలకమని, అలాంటి సమయంలో అంబులెన్స్ గ్రామానికి చేరుకోలేక పోతే రోగులను మంచాలపై మోసుకుంటూ ప్రధాన రహదారి వరకు తీసుకెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సమ్మయ్యను కూడా ఇదే విధంగా కరకగూడెం వరకు మోసుకెళ్లాల్సి వచ్చిందని తెలి పారు. గ్రామానికి 108 అంబులెన్స్ సైతం నేరుగా చేరుకోలేని పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. అంబులెన్స్ వచ్చే ప్రాంతం వరకు రోగిని మోసుకెళ్లాల్సి రావడంతో వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, గర్భిణులు, చిన్నారులు, స్టూడెంట్స్, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గర్భిణీ స్త్రీలను ముందుగానే డాక్టర్ ఆధ్వర్యంలో హాస్పటల్ కు తరలిస్తూ ఉన్నారు.

**మారని దళితుల బతుకులు**

ఏళ్లుగా రహదారి కోసం పోరాడుతున్నప్పటికీ తమ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని గాంధీనగర్ దళితులు

అంటున్నారు. ప్రభుత్వ అధికా రులు గ్రామాన్ని సందర్శించి రహదారి సమస్యను పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న దళితుల విద్య, వైద్యం, అత్యవసర సేవలు అందుబాటులోకి రావాలంటే ముందుగా రహదారి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామా నికి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అత్యవసర సమయంలో 108 వంటి సేవలు నేరుగా గ్రామానికి చేరుకు నేలా మార్గం ఏర్పాటు చేయాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు. గాంధీనగర్ జరిగిన ఈ ఘటనపై అధికా రులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

**దళితుల ప్రాణాలు రాష్ట్రంలో ఎన్నో పోతున్నాయి.**

నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సీనియర్ నాయకులు జాడి నాగరాజ్, కొండ గొర్ల కోటేశ్వరరావు, సరైన రహదారి లేని గ్రామాలు రాష్ట్రంలో చాలా ఉన్నా యని కనీస సౌకర్యాలు దళితులకు దూరంగా ఉన్నారని నేత కానీ స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు జాడి నాగరాజ్ కొండ గొర్ల కోటేశ్వరరావు మండిపడ్డారు. దళితుల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి లెక్క లేదా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల ఇలా ఉన్న కూడా పట్టించుకోని ప్రభుత్వం కాంట్రాక్టర్ల పై ఉన్న శ్రద్ధ ప్రభుత్వాలకు దళితులపై లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో అందుబాటులో ఉన్న రహదారి సౌకర్యం లేకపోవడంతో పాముకాటు తేలు కాటు వంటివి జరిగితే ఏం చేయాలో తెలియని పరిస్థితి ఉందన్నారు.

# గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

- ఘనంగా 157వ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 02 మీ వార్త ఆర్ సి:**మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు వడ్లమూడి హనుమంతరావు మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మా గాంధీ నాయకత్వం వహించి అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సత్యం, అహింస, లౌకికతత్వం వంటి ఉన్నతమైన సిద్ధాంతాలను గాంధీజీ తన జీవితంలో ఆచరించి ప్రజలకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించినప్పుడే సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొంటాయని



అన్నారు.

కార్యక్రమంలో కాసాని నాగేశ్వరరావు గౌడ్, పగిడికత్తుల ఈదయ్య మాదిగ, కట్టెకోల వెంకటేశ్వర్లు గౌడ్, తోళ్ల వెంకన్న మాదిగ, పగిడికత్తుల నాగేశ్వరరావు, పొట్టపెంజర బాలస్వామి మాదిగ, వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ, షేక్ సుభాన్, గుండెపొంగు శ్రీకాంత్ మాదిగ, కోలేకపొంగు లక్ష్మణ్, దాసరి శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిభావంతులకు ఘన సన్మానం**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన వారిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉత్తమ కవి పురస్కార గ్రహీత, అంతర్జాతీయ నంది పురస్కార గ్రహీత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన మధుర కవి పురస్కార గ్రహీత, అనాసాగరం మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబును సత్కరించారు.

అలాగే తెలంగాణ అపరమేధావిగా గుర్తింపు పొందిన, 84 పురస్కారాలు అందుకున్న గుగ్గిళ్ల దివ్యమూర్తిని ఘనంగా సన్మానించారు. సమాజానికి సేవలందిస్తూ ప్రతిభను చాటుతున్న వారిని గుర్తించి గౌరవించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

కార్యక్రమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నేలకొండపల్లి మండల, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు విజయవంతంగా నిర్వహించారు.

# గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా
# గాంధీకి ఘన నివాళులర్పించిన భూక్యా సురేష్ నాయక్.

**ఖమ్మం, అక్టోబర్ 2,మీ వార్త ప్రతినిధి :**జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య సాధనలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. సత్యం, అహింస, శాంతి, సమానత్వం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి సైతం మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో పయనిస్తూ సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా సూచించారు.

